www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం 10.02.2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రంగంలో వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# మా పగ చల్లారింది
## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఆప్ అంతం మా పంతం
- హరియాణా ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ ను ఓడించింది
- ఇప్పుడు మేము ఢిల్లీలో పోటీ చేసి ఆప్‌ను ఓడించాం
- రెండు ప్రాంతాల్లో బీజేపీయే లాభపడింది


తిరువనంతపురం : ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆమ్ ఆద్మీ పార్టీపై తమ ప్రతీకారాన్ని తీర్చుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆప్ హరియాణా ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ ఓటమికి కారణమైందని సీఎం ఆరోపించారు. అందుకే ఇప్పుడు తాము ఢిల్లీలో పోటీ చేసి ఆప్ ను ఓడించామని స్పష్టం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం అక్కడ నిర్వహించిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దానివల్ల రెండు ప్రాంతాల్లో బీజేపీకి లాభం చేకూరిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను సరైన పద్ధతిలో చేయాలని కోరారు. అలా చెయ్యకపోతే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలే కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. తద్వారా దక్షిణ రాష్ట్రాలకు మరింత అన్యాయం జరుగుతుందన్నారు. పీవీ నరసింహరావుకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందనే విషయంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని.. దానికి తానే సాక్ష్యమని అన్నారు. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, జైపాల్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ చాలా అవకాశాలు ఇచ్చిందని, నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతి చేసిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.




# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్
## జగిత్యాల డీఎస్పీ రఘుచందర్

5 ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు 1 కారు స్వాదీనం

కలంజ్యోతి, జగిత్యాల : జిల్లాలో ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్ చేశారు. ఆదివారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో డీఎస్పీ రఘుచందర్ వివరాలు వెల్లడించారు. 5 ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు, 1 కారు స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కలమడుగు నుంచి కారులో బయలుదేరి వివిధ గ్రామాల్లో జక్కుల గోపాల్, సింగం రాజు, నేరెళ్ల నరేష్, సంపతి కుమార్ స్వామి, బుర్ర రాజేందర్ ఇంటి ముందు పార్కు చేసిన బైకులు దొంగలించినట్లు నేరం ఒప్పకున్నారు. వీరంతా కలమడుగు గ్రామం, జన్నారం మండలం మంచిర్యాల జిల్లాకు చెందినవారేనని వెల్లడించారు. జ్యుడీషియల్ రిమాండ్ కు మేజిస్ట్రేట్ వద్దకు పంపుతున్నామని తెలిపారు.



# మహా కుంభమేళా @ 42 కోట్లు!

ప్రయాగ్ రాజ్ : మహాకుంభమేళాలో పుణ్యస్నానాలాచరించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో మధ్యాహ్నం వరకే 1.23 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానాలాచరించారు. ప్రయాగ్ రాజ్ కు దారితీసే 8 రహదారుల్లో 25 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతో వాహనాలు మెల్లిగా కదులుతున్నాయి. త్రివేణి సంగమ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నంతో పుణ్య స్నానాలాచరించిన వారి సంఖ్య 42 కోట్లకు పైగా చేరుకుందని అధికారులు వివరించారు. గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఆదివారం అన్ని రహదారుల్లో ప్రత్యేక దళాలను రంగంలోకి దించారు. స్నాన ఘాట్ ల వద్ద ప్రత్యేక బారికేడ్లు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. వారణాసి, లక్నో, కాన్పూర్, రేవా నుంచి ప్రయాగ్ రాజ్ కు వచ్చే దారుల్లో 25 కి.మీ. మేర జామ్ ఏర్పడింది. ప్రయాగ్ రాజ్ కు దారి తీసే అంతర్గత రహదారులు సులేం సారాయ్, నవాబ్ గంజ్, గౌహానియా నుంచి రేవా, ఝూన్సీల్లో కూడా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రయాగ్ రాజ్ కు వచ్చే విమానాలు, రైళ్లు, బస్సులు, ప్రైవేట్ వాహనాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లు కూడా మహాకుంభమేళాలో ఆదివారం పుణ్య స్నానాలాచరించారు.

కలంజ్యోతి
సోమవారం 10.02.2025



## క్రీడలతో మానసికోల్లాసం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల:** క్రీడలు స్నేహ సంబంధాలను, మానసిక ఉల్లాసాన్ని పంచుతాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రికెట్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు శరీర దృఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఏదో ఒక క్రీడల్లో రాణించాలని సూచించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాకులు, స్థానికులున్నారు.



## జామా మసీదు అధ్యక్షుడిగా షేక్ బాబు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల పట్టణ జామా ఈ మసీద్ అధ్యక్షుడిగా షేక్ బాబు ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో షేక్ బాబు విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. సభ్యులుగా ఉస్మాన్, కరీం, రిజ్వాన్, అజీమ్, మెయిన్ బేగ్, ముఫీద్ బెగ్, సాజిద్, యూసఫ్, సౌకత్, రఫీ ఉల్లా ఉన్నారు. కాగా, నూతన కమిటీని పలువురు అభినందించారు.



## కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే

**కలంజ్యోతి, నర్సాపూర్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సంతోష్ రెడ్డి ఆదివారం తెలంగాణ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను కేటీఆర్ కు వివరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో కేటీఆర్ పలు సూచనలు చేసినట్లు తెలిపారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

### అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి



**కలంజ్యోతి, జగిత్యాల :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలుర గురుకుల కళాశాల సింగరావుపేట, జగిత్యాల పట్టణంలో జ్యోతిబా పూలే గురుకుల కళాశాలలో పరిసరాలను, తరగతి గదులను, విద్యార్థినిలకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికలను, ఉపాధ్యాయుల రిజిష్టర్‌లను, వసతి గృహంలోని విద్యార్థినుల రిజిష్టర్‌లను, రికార్డులను తనిఖీ చేశారు. వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులపై ఆరా తీశారు. వసతి గృహంలోని వంటగదిని, స్టోర్ రూంను, బియ్యంను, కాయగూరలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని వీటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత గురుకుల పాఠశాల ఇన్చార్జి అధికారికి హాస్టల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లా అధికారికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ అజీజ్



**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అజీజ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పార్టీకి ప్రతిష్టకు కట్టుబడి ఉండి ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నాయకత్వంలో హత్నూర మండలంలోని ఒకటి జెడ్పీటీసీ, 14 ఎంపీటీసీలు, 32 మంది సర్పంచులు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యనే ఉండాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సాక్ష్యం పథకాలు ప్రజల మధ్య తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. భూమిలేని రైతు కూలీలను అద్వానంగా పట్టించుకున్న పాపన పోలేదన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ పథకాలను అమలుచేస్తున్న సందర్భంగా ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆ బండలు వేస్తున్నారని దీనిని ఎంతకూ సహించబోమన్నాని హెచ్చరించారు.

## కరాటే పోటీలలో రసూల్‌కు గోల్డ్ మెడల్

**కలంజ్యోతి, మల్యాల :** ధూమ్ దాం యూట్యూబ్ ఛానల్ యాక్టర్, ఇటీవల కల్కి మూవీలో నటించిన చిన్నారి ఆణిముత్యం రసూల్ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించాడు. హైదరాబాదులోనే ఎల్బి స్టేడియంలో నిర్వహించిన ఇండోర్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే పోటీలలో మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన టీ.మనివర్షిత్ (రసూల్) పాల్గొని, గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా రసూల్ ను పాఠశాల సిబ్బంది, ఛానల్ టీం మెంబర్స్ అభినందించారు.



# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

## పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు

**కలంజ్యోతి, జగిత్యాల :** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందరావు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కోసం సామల యాదగిరి స్థాపించిన పీఆర్టీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగిత్యాల జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పీఆర్టీయూ ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జీరో వన్ జీరో జీతాలు




బదిలీలు, పదోన్నతులలో కౌన్సిలింగ్ విధానం, హైస్కూల్ లలో ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పోస్టుల మంజూరు, మహిళ ఉపాధ్యాయులకు మెటర్నటీ చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పీఆర్టీయూ దేనన్నారు. ఏండ్లుగా పీఆర్టీయూకు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ, పైడిపల్లి సత్యనారాయణరావు, దండే గంగాధర్, మోర గోవర్ధన్ ను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవీఎన్ రాజు, సురేఖ, జమున, కోగిల కృష్ణ, సత్యరాజ్, రవికుమార్, మహేష్, సంధి శ్రీనివాసరెడ్డి, కుంభాల శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేష్, రత్నాకర్ రావు, దుబ్బయ్య, రాజగోపాల్, వాజిద్, వసంత, అనూజ, చందన, ప్రశాంతి, శ్రీదేవి, విద్యా, దేవి, పద్మ, తరంగిణి, తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆజ్జు భాయ్



**కలంజ్యోతి, వేములవాడ :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా వేములవాడ టీ న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మూడు జిల్లాల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమి తొలి చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా నియమించారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతికి ఘన సన్మానం

**కలంజ్యోతి, రుద్రంగి :** రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిని బొమ్మెన గ్రామానికి చెందిన బెంగళూర్ స్థిర నివాసి రంజిత్ రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.. ఇటీవల నూతనంగా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనను నియమించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సన్మానించిన రంజిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, తూము జలపతి, రోమాల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో గల వీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు చదువు చెప్పిన గురువుతో పాటు తమ పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపాలను గుర్తు చేసుకున్నట్లు తెలిపారు. తమకు చదువు బోధించిన గురువులు వారికి సన్మానించారు.

## కట్ట మైసమ్మకు కొలను పూజలు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సూరారం శ్రీశ్రీ కట్టమైసమ్మ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లుల ఆశీస్సులు మనందరిపై ఉండాలని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి అష్ట ఐశ్వర్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కిరణ్,హరి కిరణ్, భాస్కర్ రెడ్డి, నరసింహ రెడ్డి, రాజు చారి, నరేష్ రెడ్డి, తులసి, మౌనిక యాదవ్ పాల్గొన్నారు.





## చందుర్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు లింగయ్యకు సన్మానం

**కలం జ్యోతి, చందుర్తి :** రాజన్న సిరిసిల్ల చందుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన లింగాల లింగయ్యను తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ శాలువాతో సన్మానించి కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రాజూరి విష్ణు, మేడిశెట్టి మధు, కొడగంటి గంగాధర్, రాజూరి సద్గుణ, రాజూరి రఘు, నిశాంత్, యాకోబు, మ్యాకల కొమురయ్య, మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## తాను మరణించినా ఐదుగురికి ప్రాణం పోసిన
# డాక్టరమ్మ

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
ప్రమాదంలో తాను మరణించినా.. ఐదుగురికి జీవితాన్ని పోసింది ఆ వైద్యురాలు. కన్న కుమార్తెను కోల్పోయిన దుఃఖంలోనూ అవయవాలు దానం చేసేందుకు ఆ కుటుంబం ముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ కామినేని హాస్పిటల్‌లో హౌజ్ సర్జన్‌గా పని చేస్తోన్న భూమిక తన ఫ్రెండ్ యశ్వంత్‌తో కలిసి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా నార్సింగి పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ప్రమాదంలో యశ్వంత్ స్పాట్‌లోనే చనిపోగా.. హాస్పిటల్‌లో వారం రోజుల పాటు చికిత్స పొందుతూ భూమిక బ్రెయిన్ డెడ్ అయ్యారు. కుమార్తె మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. అయినప్పటికీ భూమిక అవయవాలు డొనేట్ చేసుకునేందుకు ముందుకు వచ్చారు. జీవన్ దాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ భూమిక ఆర్గాన్స్ డొనేట్ చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దాంతో ఆమె లివర్, కిడ్నీలు, గుండె ఊపిరితిత్తులను ఐదుగురికి అమర్చేందుకు డాక్టర్లు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబసభ్యులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# వైభవంగా మహాశివ పూజ

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ సహకారంతో ఆదివారం వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజలు ప్రధాన గురుస్వామి చంద్రప్రకాష్ (చందు గురుస్వామి) ఆధ్వర్యంలో నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజ కార్యక్రమానికి ముద్దాపురం దేవిదత్, వివిధ సన్నిధానాల నుంచి గురుస్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివ స్వాముల శివ నామస్మరణతో సూరారం ఉమా మహేశ్వర స్వామి ఆలయం మారుమ్రోగింది. కార్యక్రమంలో నల్లగుట్ట సోమేశ్ యాదవ్, చింతల్ జంగయ్య, మచ్చ బొల్లారం రవి, దుండిగల్



నుంచి వీరేషం, శ్రీశైలం, రవి, దేవేందర్ నగర్ హనుమంత్, బివి.రెడ్డి, బహదూర్ పల్లి భాస్కర్, రాజశేఖర్ చారి, ఎల్లం, వసంత్ రెడ్డి, వెంకటేష్, వీరేషం, శంకర్ రెడ్డి, శివ దీక్ష స్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 17 నుంచి ఉర్సు ఉత్సవాలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామశివారులో గల హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తీ రహ్మతుల్లా అలై ఉర్సు ఉత్సవాలను ఈ నెల 17వ నుంచి ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 17వ తేదీన సోమవారం సందల్ ముబారక్ (గంధం) ఊరేగింపు, 18న చిరాగా (దీపారాధన) సమ కార్యక్రమం, 19న ఖత్మా ఖురాన్ జియారత్ ఫాతిహా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, హైదరాబాద్ తదితర రాష్ట్రాల, జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొంటారన్నారు. రోజులు అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు సౌకర్యార్థం ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.





# ౨౦ వసంతాల అపూర్వ సమ్మేళనం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2005-06 పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. నాడు విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, జనార్ధన్, ప్రభ, శౌరి, సత్యనారాయణ, హేమలత, పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులు రాంప్రసాద్, నదీమ్, అశోక్, రఫీ, కల్పన, స్రవంతి, రమేష్, పెండ్యాల స్వప్న, నాగెల్లి స్వప్న, వడ్లకొండ అనిత, ఒంటరి అశోక్, పాలడుగుల మమత, స్వాతి, పబ్బ స్రవంతి, గోపి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.